# ఫార్మేటివ్ టెస్ట్ – I

**తరగతి: VI** **విషయం: సాంఘికశాస్త్రం** **మార్కులు: 20**

**I.విషయావగాహన**

**(ఎ)బహుళైచ్ఛిక ప్రశ్నలు** **4 X ½ = 2 మా**

1)  ఇది ఈ చిహ్నానికి సంబంధించినది ( )

ఎ) తారు రోడ్డు బి) బ్రాడ్ గేజ్ రైలు మార్గం సి) మీటర్ గేజ్ రైలు మార్గం డి) మట్టి రోడ్డు

2) అక్షాంశాలలో పొడవైనది ( )

ఎ) మకర రేఖ బి) భూమధ్య రేఖ సి) కర్కాటక రేఖ డి) గ్రీనిచ్ రేఖ

3)చెంచులు, కొండరెడ్లు, గోండ్ల గురించి అధ్యయనం చేసిన మానవ విజ్ఞాన శాస్త్రవేత్త ( )

ఎ) ఎం.ఎస్. శ్రీనివాస్ బి) వెర్రియర్ ఎల్విన్ సి) హకుషా డి) ఫ్యురార్ హైమన్ డార్ఫ్

4)గోండ్ పంచ్ యొక్క గ్రామ పెద్ద ( )

ఎ) పట్ల బి) సర్పంచ్ సి) ఛైర్మన్ డి) సెక్రటరీ

**(బి)క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము** **3 x 2 = 6 మా**

5) మాన చిత్రంలో ఏ అంశాలు ముఖ్యమైనవి ?

6) సూర్యుడు ఎల్లప్పుడు తూర్పున ఎందుకు ఉదయిస్తాడు ?

7) గిరిజనులలో కనిపించే ప్రధాన వృత్తుల గురించి వ్రాయండి.

**II.సమాచార నైపుణ్యాలు** **4 x 1 = 4 మా**

**8) క్రింది పేరాగ్రాఫ్ ను చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము**

<u>రేఖాంశాలు:</u>

ఒక ధృవం నుంచి వేరొక ధృవాన్ని నిట్టనిలువుగా కలుపుతూ ఉండే రేఖలను రేఖాంశాలు అని అంటారు. అక్షాంశాల్లా కాకుండా, ఇవన్నీ ఒకే పొడవును కలిగి ఉంటాయి. రెండు ముఖ్యమైన రేఖాంశాలు ఉన్నాయి. ఒకటి గీనిచ్ రేఖాంశం. దీన్నే ‘0’ డిగ్రీ రేఖాంశం అని కూడా అంటారు. వేరొకటి అంతర్జాతీయ ప్రామాణిక కాలమాన రేఖ.

i) రేఖాంశాలు అనగా నేమి ?

ii) ఒకే పొడవును కలిగి ఉండని రేఖలు ఏవి ?

iii) రెండు ముఖ్యమైన రేఖాంశాలను తెలుపుము.

iv) ‘0’ డిగ్రీ రేఖాంశానికి మరో పేరు ఏమి ?

**III.సమకాలీన / సాంఘిక అంశాలపై ప్రతిస్పందన మరియు ప్రశ్నించడం** **1 x 4 = 4 మా**

9) గిరిజనులలో అందరూ సమానం అనే భావన ఉంటుందని ఎందుకు అనుకుంటున్నారు ? సమాజంలో నివసించే అన్ని వర్గాలు సమానం అన్న భావన లేకపోతే ఏమవుతుంది ? **(లేదా)**

పోలీసు, న్యాయ వ్యవస్థల ప్రమేయం లేకుండా పంచాయితీ లో జరిగే న్యాయం మీకు సమ్మతమేనా ?

**IV.పట నైపుణ్యాలు** **1 x 4 = 4 మా**

**10) ఈ క్రింది చిత్రాన్ని గమనించి నల్లని ఛాయలో చూపించిన అర్ధగోళం పేరును కింద ఇచ్చిన గీతాల మధ్య రాయండి.**

